వైఎస్సార్ యంత్ర సేవా పథకం రైతులకు వరం

విశాలాంధ్ర-తాళ్లూరు : వైఎస్సార్ యంత్ర సేవా పథకం రైతుల పాలిట వరంగా ఉపయోగపడుతుందని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాలలో శనివారం వైయస్సార్ యంత్ర సేవా పథకం క్రింద వివిధ రకాల యంత్ర పరికరాలను ఆయన పంపిణీ చేశారు. మద్దిశెట్టి రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహకరంగా, సాగుకు అనుకూలంగా, రైతులకు వెన్నుదన్నుగా నిలవడానికి రాయితీపై యంత్రాలు, యంత్ర పరికరాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని ఇది రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రూపులకు 15 లక్షల నాలుగు వేల రూపాయలకు చెందిన 20నాగళ్లు, 15 గొర్రులు, 5 తైవాన్ స్ప్రేయర్లు ఈ సందర్భంగా ఆయన గ్రూపు సభ్యులకు పంపిణీ చేశారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

కాశి పుణ్యక్షేత్రంలో శిద్దా రాఘవరావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కాశీ పుణ్యక్షేత్రంలోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారిని శుక్రవారం కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకొని స్వామి ఆశీస్సులు అందుకున్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు. అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు అందచేసారు. కాశి పర్యటనలో శిద్దా రాఘవరావు దంపతులతో మన్యం ఫణికుమార్ కుమార్తె మన్యం సునీత దంపతులు,మనవళ్లు పాల్గొన్నారు.

రీజనల్ కో-ఆర్డినేటర్ పదవికి బాలినేని గుడ్‌బై..!

- గత కొంతకాలంగా పార్టీపై అసంతృప్తి
- పదవికి రాజీనామాపై జిల్లా వ్యాప్తంగా చర్చ
- అదేమి లేదన్న జిల్లా అధ్యక్షుడు జంకె
- ప్రస్తుతం హైదరాబాదులో బాలినేని
- బాలినేని రాజీనామాపై సందిగ్ధంలో ఆయన అనుచరులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి రీజనల్ కో ఆర్డినేటర్ పదవికి (నెల్లూరు, చిత్తూరు, కడప) రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీపై అసంతృప్తితో అసహనంగా ఉన్న బాలినేని తన పదవిపై రాజీనామా చేసినట్లు మీడియాలోను, సోషల్ మీడియాలోను హల్‌చల్ జరుగుతుంది. బాలినేని సన్నిహితుల దగ్గర తన పదవికి రాజీనామా చేసినట్లు స్పష్టం చేసినట్లు సమాచారం. బాలినేని పార్టీ పదవికి రాజీనామాపై ఉదయం నుంచి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండటంతో తన అనుచరులు సందిగ్ధంలో పడ్డారు. అసలు ఏం జరిగింది అనేది ఎవరికివారే ప్రశ్నించు కుంటున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబానికి దగ్గర బంధువు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి వైసీపీ స్థాపించినప్పటికి నుంచి జగన్ వెంటే నడిచారు. గతంలో కాంగ్రెస్ పదవి మంత్రివర్గంలో కొనసాగుతూనే ఆ పదవికి రాజీనామా చేసి జగన్‌వైపు వచ్చారు. తదనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ తరపున ఒంగోలు నుంచి విజయం సాధించారు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి చెందారు. 2019లో మళ్లీ ఆ పార్టీ తరపున పోటీ చేసి భారీ ఆధిక్యతతో విజయం సాధించారు. దీంతో వైయస్ జగన్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో పదవి పొందారు. రాష్ట్ర అటవీ విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. గత ఏడాది మంత్రివర్గ విస్తరణలో భాగంగా తన పదవిని కోల్పోయారు. అప్పటి నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. మొదటిలో బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఇన్‌ఛార్జిగా బాలినేనిని నియమించిన జగన్మోహన్‌రెడ్డి ఆతరువాత ఆ మూడు జిల్లాల బాధ్యతల నుంచి తప్పించి నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా నియమించారు. ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలనుంచి తప్పించడంతో బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓ సందర్భంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పైనే కామెంట్స్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గత ఏడాది కొంతకాలం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జోక్యం చేసుకొని బాలినేనిని పిలిపించుకొని మాట్లాడారు. అనంతరం నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల కో ఆర్డినేటర్‌గా నియమించారు. అయినా బాలినేని సంతృప్తి చెందలేదు. ఇటీవల మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రి పర్యటనలో కూడా బాలినేనికి అవమానం జరిగింది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఓఎస్‌డి ద్వారా ఫోన్ చేయించి వేదికపైకి పిలిపించుకున్నారు. అయితే జిల్లాలో తనకు మంత్రి పదవి దక్కకుండా యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఆదిమూలపు సురేష్‌కు రెండవసారి మంత్రివర్గ విస్తరణలో కూడా మంత్రి పదవి దక్కడంతో అప్పటి నుంచి మంత్రి సురేష్‌కు, బాలినేనికి మధ్య చిన్న చిన్న విభేదాలు తెరమీదకు వచ్చాయి. పార్టీ కార్యాలయంలో గత వారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మంత్రి ఆదిమూలపు సురేష్ ఇతర నాయకుల ప్రెస్‌మీట్‌లో మాట్లాడినప్పటికీ బాలినేని మాట్లాడేందుకు సముఖత చూపలేదు. అప్పుడే ఎందుకు మాట్లాడలేదనే దానిపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరిగింది. ఈ నెల 26వ తేదీన జరిగిన డీఆర్‌సీ సమీక్షా సమావేశానికి కూడా బాలినేని గైర్హాజరయ్యారు. అయితే బాలినేని సన్నిహితుల దగ్గర మాత్రం పార్టీ పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం తన రీజనల్ కో ఆర్డినేటర్ పార్టీ పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం అందింది. పలువురు మీడియా ప్రతినిధులు ఫోన్‌చేసి రాజీనామా నిజమేనా అని అడగ్గా నిజమే అని ఆయనే స్వయంగా స్పష్టం చేశారు. ఎక్కడా వ్రాతపూర్వకంగా లేకపోవడంపై తన అనుచరులు రాజీనామా చేయలేదని వాదిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఒంగోలులో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో రాజీనామాపై విలేకరులు ప్రశ్నించగా దాన్ని ఖండించారు. ప్రస్తుతానికి బాలినేని శ్రీనివాసరెడ్డి హైదరాబాదులో ఉన్నారు. ఆయన రాజీనామాపై జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతుంది.

మోదీ నిరంకుశ విధానాలు దేశానికి ప్రమాదం

- ప్రజా ఉద్యమాలతో ప్రతిఘటిద్దాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య
- కొండేపిలో సీపీఐ, సీపీఎం భారీ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మతోన్మాదుల అండతో దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజలు ఉద్యమాల్లోకి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శనివారం కొండేపి నియోజకవర్గ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభేరి సదస్సుకు జీ ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొండేపిలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సీపీఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి మస్తాన్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ఈశ్వరయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి30 వరకు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజా స్వామీక, నిరంకుశ, మతోన్మాద విధానాలను ప్రతిఘటిస్తూ ప్రచార భేరీ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రకృతి వనరులైన అడవులు, భూములు, భూగర్భంలోని బొగ్గు గనులు, రంగురాళ్ల, ముగ్గురాళ్ల గనులు, బంగారం, బాక్సైటు మొదలైన గనులన్నీ ఆదానికి మోడీ ప్రభుత్వం అప్పగించిందని అన్నారు. భూమి మీద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వేలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, విమానయానాలు, ఆయిల్ నిక్షేపాలు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు, పోర్టులు ఏవి మిగలకుండా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ఈ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ దేశ అభివృద్ధిలోనూ, ప్రజా సంక్షేమంలోనూ, దేశ ఆర్థిక వ్యవస్థను సజావుగా సాగేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఇవన్నీ కార్పొరేట్ల పరమైతే ప్రజల జీవితాలు అంధకారమయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరొకవైపు 65 శాతం మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా విదేశీ స్వదేశీ సామ్రాజ్యవాదులకు అప్పగించే చట్టాలు తెచ్చారని, ప్రజా పోరాటాలతో తాత్కాలికంగా వెనక్కు తగ్గినా, దొంగ చాటుగా అదే చట్టాలు అమలు చేస్తున్నారని అన్నారు. కష్టజీవులకు కాస్త కూస్తో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ సీపీఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ మోది పాలనలో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. పాలకుల విధానాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడుపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర అభివృద్ధి మరో 30 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రాష్ట్ర విభజన జరిగి రాష్ట్రానికి అన్ని విధాలా నష్టం జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వీటిపై కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఎందుకు లేదని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకటరావు మాట్లాడుతూ మోది తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి శూన్యమన్నారు. మరోపక్క దళితులు, గిరిజనులపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికితీసి పేదల అకౌంట్‌లో జమ చేస్తామన్న మోది హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారా ఆందోళనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు వి.మోజెస్, బాలకోటయ్య ప్రభాకర్, అంగలకుర్తి బ్రహ్మయ్య, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మల్లెల కొండయ్య, అంగలకుర్తి సూరిబాబు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

- విశాఖ ఉక్కు పరిరక్షణకు రైతుల సంఘీభావం
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు

మాట్లాడుతున్న చుండూరి రంగారావు

విశాలాంధ్ర-ఒంగోలు : విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఏప్రిల్ 3వ తేదీన నిర్వహిస్తున్న రాస్తారోకోకు అన్నిరైతు సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వినర్ చుండూరి రంగారావు పేర్కొన్నారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో శనివారం ప్రకాశం జిల్లా రైతు సంఘాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రంగారావు మాట్లాడుతూ 32 మంది బలిదానంతో, అనేక మంది ప్రజాప్రతినిధుల రాజీనామాలతో, ప్రజా ఉద్యమాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రయివేటు పరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి కావాల్సిన ఇనుప గనులను కేటాయించని కేంద్ర ప్రభుత్వానికి దానిని ప్రయివేటు పరం చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశంలోని కార్మికుల, రైతుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం ఆదానీ, అంబానీ ఆస్తులను పెంచటమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న కేంద్రంలోని బిజెపి పార్టీకి ఒక నిమిషం కూడా దేశాన్ని పాలించే హక్కు లేదన్నారు. వెంటనే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులతో కలిసి కర్షకులు ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, పమిడి వెంకట్రావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, రైతు నాయకులు పరిటాల కోటేశ్వరరావు, ఎన్ నాగరాజు, పెంట్యాల హనుమంతరావు, మండవ శ్రీనివాసరావు, భీమనాథం జయరామిరెడ్డి, దూళిపాళ వీర నారాయణ, చెరుకూరి వాసు, ఎస్‌కె మాబు పాల్గొన్నారు.

కొండెపిలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?

- ఎమ్మెల్యే స్వామికి వరికూటి సవాల్

విశాలాంధ్ర - శింగరాయకొండ : ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కొండెపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే స్వామి రావాలని కొండెపి వైఎస్‌ఆర్‌సిపిఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు బహిరంగ సవాల్ విసిరారు. జన్మభూమి కమటీల పేరుతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులు చెంబులతో ఆయన ఇంటిని ముట్టడించే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు. జగనన్న మా భవిష్యత్ జగనన్నే మానమ్మకం కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సోమరాజుపల్లి పంచాయతీ ఫకీర్ పాలెంలో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు రాలేని ఎమ్మెల్యే అసెంబ్లీలో మాత్రం ప్రగల్భాలు పలుకుతాడని విమర్శించారు. జగనన్న మా భవిష్యత్ జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జెఎసి కన్వీనర్లు, గ్రామ కన్వీనర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులను అభినందించారు. రాష్ట్రంలో కోటి 65లక్షల గృహాలు ఉండగా కోటి 45 లక్షల ఇళ్లను వైఎస్‌ఆర్‌సిపి జెఎసి కన్వీనర్లు గ్రామ కన్వీనర్లు సందర్శించినపుడు లబ్దిదారులు జగనన్నకు తోడుగా మేమున్నాం అని కోటి పదిలక్షల మిస్‌డ్ కాల్స్‌తో జగనన్నకు మద్దతు తెలిపారన్నారు. కొండెపి నియోజకవర్గంలో లక్షా 3వేల గృహాలుంటే 50గృహాలనుండి మిస్‌డ్ కాల్స్ వచ్చాయన్నారు.

భారీ ర్యాలీ : జగనన్న మా భవిష్యత్ జగనన్నే మా నమ్మకం ముగింపు కార్యక్రమంతో పాటు సోమరాజుపల్లిలో గడపగడపకు కార్యక్రమం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వైసిపి నాయకుడు యన్నాబత్తిన కార్తీక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. శింగరాయకొండ మండలం కలికివాయ ఫ్లైఓవర్ వద్దకు తన అనుచరులతో పెద్ద ఎత్తున బైక్‌లతో చేరుకుని స్వాగతం పలికారు. 500కు పైగా బైకులతో తన అనుచరులతో కలిసి అక్కడకు చేరుకున్న కార్తీక్ వరికూటి అశోక్‌బాబుకు ఘనస్వాగతం పలికారు. బైక్‌ల ర్యాలీని కొనసాగించి కందుకూరురోడ్డులోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ కొనసాగి శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి పంచాయతీ ఫకీర్‌పాలెం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీ అనంతరం సోమరాజుపల్లిలో గడపగడపకు కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కట్టాశోభారాణి, వైఎస్‌ఎంపిపి రవికుమార్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ నాయకులు చింతపల్లి హరిబాబు,పిట్టా బ్రహ్మయ్య, సుల్తాన్, జెఎసి కన్వీనర్ తన్నీరు సుబ్బారావు,సచివాలయ కన్వీనర్లు మాలకొండయ్య, రమణయ్య, శైలజ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర - శింగరాయకొండ : సోమరాజుల్లిరోడ్డులో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని ఎస్‌ఐఫిరోజాఫాతిమా శనివారం 10 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో తనిఖీ చేయగా వీరమాచి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వద్ద 10 క్వార్టర్ బాటిళ్ళు లభించినట్లు ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని, కందుకూరు కోర్టుకు పంపినట్లు తెలిపారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర-పామూరు : క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సరస్వతి విద్యాసంస్థల అధినేత ఏ.వి రమణారెడ్డి, ఆంధ్ర పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీనివాసరావు జాలిరెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు కరస్పాండెంట్ ఎం జయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన రమణారెడ్డి, శ్రీనివాసరావు, జాలిరెడ్డి మాట్లాడుతూ పట్టణాల్లో అందించే కార్పొరేట్ విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంతమైన పామూరు పట్టణంలో సెయింట్ మార్క్స్ విద్యాసంస్థ ఆధునిక పద్ధతులతో విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఎం జయకుమార్‌ను అభినందించారు.

జడ్పీటీసీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా చైర్మన్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జెడ్పిటిసి క్యాంపు కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. శనివారం మండలం కార్యాలయం వద్ద జడ్పిటిసి క్యాంప్ కార్యాలయాన్ని ఎంపీపీ రామణ మహాలక్ష్మి అధ్యక్షతన వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి జెడ్పిటిసి ఎన్నిక కాబడిన తర్వాత ఆయన కార్యాలయాన్ని బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిషత్ నుండి వెలిగండ్ల మండలానికి కావలసిన అభివృద్ధిని అందించేందుకు జిల్లా పరిషత్తు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అభివృద్ధికి తోడ్పడ్తామని అన్నారు రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అన్ని వర్గాలను అభివృద్ధి సేస్తుందని ప్రజలకు సంక్షేమాలను అందించెందు సంతోషించవలసిన అవసరం ఉన్నదని దళారుల ప్రమేయం లేకుండా ప్రజల వద్దకు జగనన్న పాలన అందిస్తున్నారని అన్నారు ఈ క్రమంలో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యంగా ప్రజల వద్దనే ఉన్నదని ఇటువంటి పాలన ఏ ముఖ్యమంత్రి అందించలేదని కేవలం వారి మాత్రమే పాల్పడ్డారని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలే దేవుళ్ళుగా భావించి మీ వద్దకే పరిపాలన అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, కటిక కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మి కుమారి, వైస్ ఎంపీపీలు భారతి, తాతపూడి మేరీ పుష్ప, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కుప్పనబోయిన పద్మావతి, మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, దేవ సహాయం, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, కటికల వెంకటరత్నం, సర్పంచులు తాతపూడి సురేష్, కటికల రీభ్క, శ్యామల కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, సేవాదల్ అధ్యక్షులు నల్లబోతుల చెన్న కృష్ణయ్య, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షులు యేలికా రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, దాదా సోమయ్య, గిద్ద బ్రహ్మయ్య, పాణ్యం మురళి, తదితరులు పాల్గొన్నారు.

మే 10న ఒంగోలులో ఎస్సీ, ఎస్టీ నిఘా పర్యవేక్షణ కమిటీ సమావేశం

- దళిత నేత నీలం వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : మే 10వ తేదీన జిల్లా ఇంచార్జ్ మంత్రి మేరుగ నాగార్జున అధ్యక్షతన జిల్లాకు చెందిన మంత్రి ఆదిములపు సురేష్ ముఖ్య అతిథిగా ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగుతుందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి కేసుల అమలు తీరుపై మార్కాపురం పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశం అనంతరం నీలం నాగేంద్ర మాట్లాడారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మరియు జిల్లా ఎస్‌పి మల్లికా గార్గ్ ఒంగోలు, మార్కాపురం,దర్శి, కనిగిరి డిఎస్‌పిలు మరియు జిల్లాలో ముఖ్య అనేక శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారు అన్నారు జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి ఫిర్యాదులు పోలీసు స్టేషన్లో సరిగా నమోదు కావటం లేదని తెలిపారు.ఎస్‌సి,ఎస్‌టి ఫిర్యాదుల పట్ల సంబంధిత ఎస్‌ఐలు, సీఐలు ఆలసత్వం వహిస్తున్నారు అన్నారు సెక్షన్ 4 ప్రకారం ఎస్‌సి,ఎస్‌టి కేసులలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవచ్చు అన్నారు. కానీ 2016 సంవత్సరంలో వచ్చిన ఎస్‌సి,ఎస్‌టి అమిడ్‌మెంట్ యాక్ట్ 95జిఓ ప్రకారం సెక్షన్3(1) సిటీ మైగ్రేషన్ ఎట్ ద హ్యాండ్ ఆఫ్ ఎ పబ్లిక్ సర్వెంట్ ప్రకారం ప్రభుత్వ అధికారిపై పోలీసు కేసు నమోదు చేయొచ్చు అన్నారు గతంలో కేవలం 22 సెక్షన్లతో ఉన్న ఎస్‌సి,ఎస్‌టి చట్టాన్ని 47 సెక్షన్లగా మార్చారు అన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కేసుల చాలామంది పోలీసులు కేసులు నమోదు చేయడం లేదన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. పరీక్షలకు ఉన్న ఈ మూడు వారాల సమయాన్ని ఈ దిశగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్ ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, ప్రభుత్వరంగంలో ఉండే జూనియర్ కాలేజీల ప్రిన్సి పాళ్లతో శనివారం ఆయన స్థానిక ఏకెవికె కాలేజీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెయిల్ అయిన విద్యార్థులు డిప్రెషన్‌కు గురికాకుండా ముందుగా వారిలో మనోధైర్యం నింపి సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించగలమనే ధైర్యం నింపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ దిశగా వారిని సన్నద్ధం చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సబ్జెక్టులు బోధించాలని ఆయన స్పష్టం చేశారు. రెసిడెన్సియల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు వచ్చే మూడు వారాలు కాలేజీలోనే ఉండి విద్యార్థులు సన్నద్ధమవుతున్న తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవి సెలవులకు ఇంటికి వెళ్లిన వారిని తక్షణమే కాలేజీలకు రప్పించాలని, ఈ దిశగా వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడాలని చెప్పారు. ఉద్యోగం చేస్తున్నామనే భావనతో కాకుండా విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించి వారి భవిష్యత్తు కోసం ప్రిన్సిపాళ్లు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. సప్లిమెంటరీ ఫలితాలు నిరాశాజనకంగా వస్తే టీచర్లపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. వెనుకబడిన విద్యార్థులను ఉద్దేశించి స్లో లెర్నర్స్ అనే పథం ఉపయోగించవద్దని వారిని ఫ్యూచర్ లెర్నర్స్‌గా భావించాలని సూచించారు. ప్రాధాన్యత కలిగిన మరియు సులభంగా అర్థమయ్యే అంశాలను ఈ 21 రోజులలో విద్యార్థులకు బోధించడంతో పాటు వాటిని తగిన విధంగా పరీక్షల్లో రాసేలా ప్రాక్టీసు చేయించాలని కలెక్టర్ చెప్పారు. వచ్చే మూడు వారాలకు సంబంధించి విద్యార్థులు, టీచర్ల హాజరు వివరాలను ప్రతిరోజు తనకు నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌జెడి వివి సుబ్బారావు, ఆర్‌ఐఓ సైమన్ విక్టర్, డీఈఓ పి రమేష్, డీవీఈఓలు ఎస్‌వి సుబ్బారావు, కె ఆంజనేయులు, ఏఎల్‌ఎస్ కో ఆర్డినేటర్ వి.సుబ్బారావు, కేజీబీవీల నియంత్రణ అధికారి మాధవి పాల్గొన్నారు.

రోడ్డు కుంగి బైకిస్టులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం అనంతరాయునిపల్లి సమీపంలో రోడ్డు పరిస్థితి ఇది. కొమరోలు టు శిగరపల్లి రూట్‌లో అనంతరానిపల్లె సమీపంలో వెళ్తుండగా రోడ్డు కుంగి బైక్‌పై వెళ్తున్న వాహదారులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిలను కొమరోలు ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో వాహన చోధకులకు ఇబ్బందిగా మారింది.

కొలతల ప్రకారం పనిచేస్తే కూలి గిట్టుబాటు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉపాధి పని చేస్తున్న కూలీలకు ప్రభుత్వం నిబంధనలు మేరకు కొలతల ప్రకారం పని చేస్తే ప్రతిరోజు 272 రూపాయల కూలి గిట్టుబాటు అవుతుందని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండలంలోని పులిపాడు, మారెళ్ళ, పూరిమెట్ల, ముండ్లమూరు గ్రామాలలో రోడ్డు పనులు, పూడికతీత పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి పనికి వెళ్లే కూలీలందరూ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు కొలతల ప్రకారం పని చేస్తే రోజుకి ఒక్కొక్కరికి 272 రూపాయలు కూలి పడుతుందని ఆమె అన్నారు. ఉపాధి పనుల వద్ద కూలీలందరికీ మంచినీటి సౌకర్యంతో పాటు, మెడికల్ కిట్లు, ఎండలో ఉండకుండా ఉండేందుకు నీడపట్ట ఏర్పాటు చేయాలన్నారు. కూలీల మస్టర్లలో తేడా వస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కే కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, అశోక్, మాలకొండారెడ్డి, సుధాకర్, సాలెం, రూతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ పామూరులో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మండలంలో శనివారం సుడిగాలి పర్యటన జరిపారు. పట్టణానికి చెందిన పేద మహిళ పసుపులేటి విజయ భర్తను కోల్పోయి తన పిల్లలు ఇద్దరు అనూష, శ్రీకాంత్, మంచానికే పరిమితమైన విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న సత్యనారాయణరెడ్డి వారింటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్య ఖర్చులు నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ సహాయం అందిస్తానని భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు ఆపరేషన్ చేయించుకున్న గుంటుమడుగు వెంకటేశ్వర్లును పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంబటి కొండారెడ్డి, చింతల పాలెం ఉపసర్పంచ్ కేతు రమేష్‌రెడ్డి, ముడియం అనంతరెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, మోపాడు ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, బైరెడ్డి శంకర్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, కందుల శ్రీను, పొట్లూరి విష్ణు, కేతు బ్రహ్మానందరెడ్డి, కోటపాటి రమణారెడ్డి, ఎం జనార్దన్, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, సీతారాంపురం సర్పంచ్ రవీంద్రారెడ్డి, ఫణింద్రరెడ్డి, శ్రీకాంత్, రెడ్డి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యటనలో కనిపించని వైసీపీ ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మండలంలో జరిపిన పర్యటనలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు కనిపించకపోవడం విమర్శలకు దారి తీసింది. శనివారం చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పట్టణంలో పలువురిని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. పాదచారులు, ప్రయాణికులకు వేసవి దాహార్తిని తీర్చేందుకు పట్టణంలోని మమ్మీ డాడీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రమును ప్రారంభించారు. మండలంలో అధికార వైసీపీలోని అసమ్మతి కార్యకర్తలు మినహా మండలంలోని ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకముగానైనా కలవడానికి సాహసించ లేకపోయారు. నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధి అనుమతి లేకపోవడంతో చింతలచెరువు పర్యటనకు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు స్పందించలేదని జగన్మోహన్‌రెడ్డి అభిమానులు నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధిపై పెదవి విరుస్తున్నారు.

ప్రజా సర్వేకు సంపూర్ణ మద్దతు

ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : గత నాలుగు సంవత్సరాల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నిర్వహించిన సర్వేలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అభివృద్ధి సంక్షేమం అనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారని అందులో భాగంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు సచివాలయం గృహ రథ సారథులు ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కోటి 65 లక్షల కుటుంబాలు ఉండగా కోటి 50 లక్షల కుటుంబాలను కలవడం జరిగిందని అందులో కోటి 10 లక్షల కుటుంబాలు జగన్ పాలనకు సంపూర్ణ మద్దతును ప్రకటించాయని అన్నారు. అలాగే మార్కాపురం నియోజక వర్గంలో 89 వేల కుటుంబాలు ఉండగా 78 వేల కుటుంబాలను కలవడం జరిగిందని, అందులో 59400 కుటుంబాలు వైసీపీ ప్రభుత్వ పాలన పట్ల సంపూర్ణ మద్దతును, ఆశీస్సులను అందించారని అన్నారు. నియోజక వర్గంలో 69 శాతం మంది ప్రజలు సంపూర్ణ మద్దతును అందిస్తూ ముఖ్యమంత్రి పాలనకు జేజేలు పలుకుతున్నారని అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గ్రామాలలోని ప్రజలకు మండల కార్యాలయాల చుట్టు తిరిగే ఇబ్బందులు తప్పాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ ఎం షంషీర్‌ఆలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ సీహెచ్ కనకదుర్గ, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, శ్రీ లక్ష్మీచెన్న కేశవస్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె మహ్మద్ రఫి, మునిసిపల్ కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, కె.నగేష్, ఎస్‌కె షెక్షావలి, కొత్త కృష్ణ, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసీపీ నాయకులు డి బాబి, ఎం ఉత్తమ్‌కుమార్, ఎస్‌కె ఉస్మాన్, సీహెచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో బ్రహ్మారథం

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనను ప్రజలకు తెలియ పరిచేందుకు చేపట్టిన జగనన్నే- మా భవిష్యత్తు, మా నమ్మకం- నువ్వే జగనన్న కార్యక్రమాలకు ప్రజల బ్రహ్మారథం పట్టారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు అన్నారు. స్థానిక విజయ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 1ఒక కోటి 45 లక్షల కుటుంబాలను తాకి 1ఒక కోటి 10పది లక్షల మంది మిస్డ్ కాల్స్ ద్వారా ఆ కుటుంబాలకు ప్రభుత్వం చేరువైందని తెలియజెప్పడమే ఈ కార్యక్రమం గొప్ప విజయవంతంగా పూర్తయిందన్నారు. జగనన్నే -మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంగా సంతనూతలపాడులో నియోజక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తో పాటుగా జేసిఎస్ కన్వీనర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలుఅందరి సహాయ సహకారాలతోదిగ్విజయంగా పూర్తయిందనిప్రతికుటుంబానికి ప్రభుత్వంచేపట్టిన పథకాలు చేరువై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆ కుటుంబంలో జరిగిన మేలును వారికి తెలియజేసి వారి సెల్ ఫోన్ నుండి ప్రభుత్వ పనితీరుపై 65/: శాతం మిస్ కాల్స్ ఇప్పించటం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

మే 1న నియోజకవర్గ స్థాయి 'స్పందన'

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అధ్యక్షతన మే నెల ఒకటవ తేదీ సోమవారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గస్థాయి స్పందన కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని తహశీల్దార్ కే ప్రవీణ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజ రవుతారని మండలంలోని ప్రజలు ఈ సమస్యలపై అర్జీలు ఇచ్చి నట్లయితే వాటిని పరిశీలించి పరిష్కరించడం జరుగు తుం దన్నారు. ఈ స్పందన కార్యక్రమంపై మండలంలోని అన్ని గ్రామాల్లో దండోరా ద్వారా తెలియపరచడం జరుగు తుందన్నారు. మండల ప్రజలు మీ సమస్యలపై స్పందనలో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

జేఈఈ మెయిన్స్‌లో 'శ్రీ సరస్వతి' అసాధారణ ఫలితాలు

విశాలాంధ్ర-ఒంగోలు : జెఇఇ మెయిన్స్ 2023 పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యాసంస్థలు సాధారణ విద్యార్థుల చేత అసాధారణ పర్సంటైన్‌తో జాతీయ స్థాయిలో తమ సత్తాచాటింది. కంటే విష్ణుమాధవ్ ఆలిండియా స్థాయిలో 99.07 పర్సంటైన్, తుమ్మా నితిన్‌రెడ్డి 98.41,ఎన్ అమూల్య 98.15, గంగవరపు మధుమతి 97.39,కేశవరపు నితీష్ రెడ్డి 96.77,నుసుం జయప్రకాష్‌రెడ్డి 96.75,అంబటి శంకర్‌రెడ్డి 96.36 ఆలిండియా స్థాయిలో పర్సంటైన్ సాధించారు. 90 పర్సంటైన్‌కు పైగా 19 మంది, 80 పర్సంటైన్‌కు పైగా 54మంది,70 పర్సంటైన్‌కు పైగా 110 మంది లతో పాటుగా జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023లో 141 మంది విద్యార్థులు అర్హత సాధించారు. అలాగే ఆలిండియా స్థాయిలలో యర్రమోతు కార్తికేయ 200వ ర్యాంకు, పాలేపు వెంకటేష్ 660వ ర్యాంకులు సాధించారు. వెయ్యిలోపు ఆలిండియా స్థాయిలో 9 మంది, రెండు వేలలోపు 22 మంది, మూడు వేల లోపు 41 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఎవి రమణారెడ్డి, డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, విద్యార్థులను అభినందించారు.

'శ్రీ నాగభైరవ' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఒంగోలు : జెఇఇ మెయిన్స్ 2023 పరీక్షా ఫలితాలలో శ్రీ నాగభైరవ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి విజయదుందుభీ మోగించారు. ఇ రాజేశ్వరి ఆలిండియా స్థాయిలో 185వ ర్యాంకు, ఎస్ అభిరామ్ 396వ ర్యాంకు, ఎం అభినయ్ 4502 ర్యాంకులతో తమ సత్తా చాటారు. వీరితో పాటుగా ఎస్ మానస, ఎం వెంకట సురేష్, పివి సాయి దరహాస్, కె పూజిత,కె హరిణీ శ్రీ, ఇ చరిష్మాసాన్వితలతో పాటుగా మొత్తం 9 మంది ఎన్ఐటి సీటులో అర్హత సాధించారు. ఐపిఇ మార్కులు ఒక్కటే ప్రధానం కాకుండా మొదటి నుండి ఆబ్జెక్టివ్ మెథడ్‌లో విద్యాబోధన చేస్తూ ఈ విజయాలకు కారకులైన అధ్యాపక బృందాన్ని, విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ నాగభైరవ వీరబాబు అభినందించారు.

నేడు ఐసీడీఎస్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని కొండేపి రోడ్‌లో నూతనంగా నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంబి స్తున్నట్లు సూపర్‌వైజర్ సైదాబి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలో సింగరాయకొండ, జరుగుమల్లి, కొండేపి మండలాల్లోని మొత్తం 215 అంగన్వాడి సెంటర్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ డైరెక్టర్, సిడిపిఓ, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని ఒక ప్రకటనలో తెలిపారు. కావున అంగన్వాడీ కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలన్నారు.

సింగరాయకొండకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-టంగుటూరు : కొండేపి నియోజకవర్గంలోని శింగరాయకొండలో శనివారం జరుగుతున్న జగనన్న మాతోడు కార్యక్రమానికి టంగుటూరు వైసీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. టంగుటూరులోని వైసీపీ పార్టీ కార్యాలయం నుండి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు బైక్ ర్యాలీతో భారీ ఎత్తున జగనన్న మాతోడు కార్యక్రమానికి తరలివెళ్లారు.

ఘనంగా ఎంపీపీ గంగసాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల వైసీపీ యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. శనివారం సాయంత్రం స్థానిక వైసీపీ కార్యాలయంలో యాదాల వెంకట సాయి కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీపీగా ఎన్నికై శాసనసభ్యులు బొర్రా మధుసూదన్ యాదవ్ సహ కారముతో మండల అభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇంకా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని సాయి కిరణ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తున్న నవనీత్ సొంత రాష్ట్రం ఉత్తర ప్రదేశ్‌కు బదిలీ కావడంతో శనివారం ఉప్పుగుండూరు బ్యాంకులో గ్రామానికి చెందిన పలువురు వ్యాపారులు మేనేజర్‌ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూలబోకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొంజేటి సురేష్ బాబు మాట్లాడుతూ అతిపెద్ద వాణిజ్య గ్రామమైన ఉప్పుగుండూరు యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా నవనీత్ ఖాతాదారులకు అందించిన సేవలు అభి నందనీయమన్నారు. బ్యాంక్ అభివృద్ధితోపాటు ఖాతాదా రులకు ఖచ్చితమైన సేవలు అందించడంలో నవనీత్ ఎల్లప్పుడూ ముందుండేవారన్నారు. మేనేజర్ నవనీత్ ఉప్పుగుండూరు బ్రాంచ్ టర్నోవర్ పెంచడంతోపాటు కొత్త ఖాతాదారులను చేర్చడం జరిగిందన్నారు. విధుల్లో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో మోటమర్రి నాగేశ్వరావు, అమరా వేణు, తేల్లపోలు శ్రీరాములు, సీమా సుబ్బారావు, బ్యాంకు సబ్ మేనేజర్ ప్రదీప్ చంద్ర, ఆఫీసర్ జే వర్మ, ఆర్డిఓ నీరజ్, క్యాషియర్ షైనీప్రియ, గోల్డ్ అప్రైజర్ జి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

దేవయ్య మృతికి సంతాపం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జాల్లపల్లి గ్రామానికి చెందిన లింగాల దేవయ్య మృతి చెందటంతో తెలుగుదేశం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, తిట్ల నారాయణ, వేన్నా రమణారెడ్డి, గోన వెంకటయ్య, చందా బాలకాశిరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన మంచినీటి పైపుల మరమ్మతులు

విశాలాంధ్ర-కంభం : కంభం గ్రామ పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీలో గత ఐదు రోజులుగా మంచినీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో వెంటనే స్పందించిన కంభం సర్పంచ్ పల్నాటి బోడెయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.బ్రహ్మయ్యలు టర్న్ కాక్ సిబ్బందిని మరమ్మతులకు ఆదేశించారు. అర్బన్ కాలనీలోని మూడు లైన్లలో మెయిన్ లైన్ మంచినీటి పైపులు పగిలిపోయి వుండటం వలన పంచాయతీ టర్న్ కాక్ సిబ్బంది సయ్యద్.మున్న, బాషాలు పంచాయతీ సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన మూడు లైన్లలో గుంతలు తీయించి పగిలిపోయిన పైపుల స్థానంలో కొత్త పైపులు వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు డాక్టర్.సద్దాం హుస్సేన్, షేక్. ఖాదర్ బీ, పార్ష అంజమ్మలు, అధికారులకు, సిబ్బందికి అర్బన్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని దేవనగరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు స్థానిక శ్రీ శ్రీనివాస ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో శనివారం తల్లి దండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదోనోపాధ్యాయులు కె.రాజ్యలక్ష్మి, వి.బాలలింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నారులలో పఠనాసక్తి పెంపొం దించేలా తల్లిదండ్రులు తమవంతు ప్రయత్నం చేయాలని ఉద్బోధించారు. అనంతరం ప్రగతి పత్రాలను అందజేసి విద్యార్థుల విద్యా సామర్థ్యాలపై సమగ్ర అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉదయగిరి వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, సీహెచ్.నారాయణ, కె.శివాజి,శ్రీనివాసులు, సిఆర్పీలు బాబూరావు, మురళీమోహన్ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిబుల్ రైడింగ్ వాహనదారులకు అపరాధ రుసుం

విశాలాంధ్ర-కంభం : స్థానిక కంభం వై జంక్షన్ దగ్గర ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లిక ఇర్గ్ ఆదేశాల మేరకు కంభం ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు ఎన్‌హెచ్-544- డిపై వన్‌వేలో త్రిబుల్ రైడింగ్ వస్తున్న వాహన దారులకు రుసుము విధించి కౌన్సిలింగ్ ఇచ్చి, ఓవర్ లోడ్‌తో వెళుతున్న వాహనాలకు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలకు సెలవులు అయినందున ఎట్టి పరిస్థితిలో కూడా చిన్న పిల్లలకు మోటార్ సైకిళ్ళు ఇవ్వవద్దని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని కావున తల్లిదండ్రులకు పిల్లలకు మోటార్ సైకిల్స్ ఇచ్చి ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహన ములు నడిపిన యెడల వారిపై కేసులు నమోదు చేయ బడతాయని కంభం ఎస్ఐ వి నాగ మల్లేశ్వరరావు తెలిపారు.

ఘనంగా సీతరాముల కళ్యాణం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వెంకటరాయుని పల్లె గ్రామంలో శనివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా సానికొమ్ము నారాయణరెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్ దంపతులు కళ్యాణంలో పాల్గొని సీతారాములకు తలంబ్రాలు పోయడం జరిగింది. ఈ కళ్యాణంకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి వారి దంపతులు రజినిలు కలసి రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం సీతారాముల కళ్యాణం నిర్వహించిన నారాయణరెడ్డి దంపతులకు తిరుపతిరెడ్డి దంపతులు కలసి పట్టు వస్త్రములు పెట్టి వారి చేత ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, హనుమంతాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా దొండపాటి

విశాలాంధ్ర-పెద్దారవీడు : జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా దొండపాటి వెంకటసుబ్బారెడ్డి పెద్దారవీడు గ్రంథ పాలకుడుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శు క్రవారం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ అభినందన సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కే ఆదిలక్ష్మి, డిప్యూటీ లైబ్రేరియన్ శ్రీమతి బి కోటేశ్వరి పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'లో 1.45 కోట్ల కుటుంబాలు

- వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాపితంగా 1.45 కోట్ల కుటుంబాలు భాగస్వామ్యం అయ్యాయని వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి పేర్కొన్నారు.స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. జంకే మాట్లాడుతూ ఏప్రిల్ 7వ తేదీన, వైఎస్సార్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వేను ప్రారంభించింది. ఇందులో 7 లక్షల మంది పార్టీ సైనికులు ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలు వారి కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఎవరిని విశ్వసిస్తున్నారనే అంశంపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారన్నారు. గతంలో చెప్పినట్లుగా ఈ రోజు జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే తుది ఫలితాలను మీ ముందు ప్రకటిస్తున్నాము. సర్వే ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ఈ కార్యక్రమంలో 1.45 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయి. జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా 1.1 కోట్లకు పైగా మిస్డ్ కాల్స్ వచ్చాయని ప్రకటించడానికి గర్విస్తున్నామనా్రు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు సీఎం జగనన్న ప్రభుత్వానికి చూపిన మద్దతు చారిత్రాత్మకమే కాక, ప్రజలు స్వచ్ఛందంగా వారి అభిప్రాయాలు వ్యక్తం చేసిన గొప్ప కార్యక్రమం ఈ మెగా పీపుల్స్ సర్వే అన్నారు. క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీ క్యాడర్ నిబద్ధత పట్టుదలతో పని చేసి ఈ సర్వేని పారదర్శకంగా నిర్వ హించారు. ఫలితాలతో దేశంలోని ఏ రాజకీయ పార్టీ చేపట్టలేని అతిపెద్ద పబ్లిక్ సర్వేగా జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఓడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి,జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, బోట్ల సుబ్బారావు, సురేష్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుర్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-కనిగిరి : జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైనందుకు శనివారం బుర్రా మధు సూధన్ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి పురవీధుల్లో అట్టహాసంగా బైక్ ర్యాలీ జరిగింది. వైఎస్ఆర్ భవన్ నుంచి వైఎస్ఆర్ రోడ్, ఎంఎస్ఆర్ రోడ్ మీదుగా పామూరు బస్టాండ్‌లో మానవహారం జరిగింది. ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ ఏప్రిల్ 7 తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "జగనన్నే మా భవిష్యత్" పేరుతో సర్వేను ప్రారంభించటం జరిగిందని గృహసారథులు, పార్టీ నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరిగింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సీఎం జగనన్న ప్రభుత్వానికి చూపిన మద్దతు చారిత్రాత్మకయే కాక ప్రజల్లో స్వచ్ఛందంగా వారి అభి ప్రాయాలు వ్యక్తం చేశారని చెప్పారు. కనిగిరి నియోజకవర్గంలో మీ ద్వారా అత్యంత పారదర్శకమైన మెగా సర్వే పాల్గొన్న పార్టీ క్యాడర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫూర్, దేవకి వెంకటేశ్వర్లు, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రంగనాయకుల రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులూ తదితరులు పాల్గొన్నారు.